క్లుప్తంగా

హెచ్ఎంకు సన్మానం



హెచ్ఎం నాయుడును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వేపాడ: మండలంలోని బొద్దాం ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన హెచ్ఎం జి.ఆర్.కె.నాయుడు, ఆఫీస్ అసిస్టెంట్ భరద్వాజ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికి హెచ్ఎం అందించిన సేవలను కొనియాడారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

బొండపల్లి: గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు మండల అధికారులకు సూచించా రు. మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె దుర్గాప్రసాద్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కన్వర్జెన్సీ సమా వేశం నిర్వహించారు. శాఖల వారీగా అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్‌లతో పాటు, సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించా రు. పాఠశాలల్లో నాడు–నేడు రెండో విడత పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయించాలని సూచించారు. తహసీల్దార్ డి.జి.ఎస్.ఎం.ప్రసాదరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, ఐసీడీఎస్ గంట్యాడ పీఓ ఉమాపరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బిందు సేద్యంతో బహుళ ప్రయోజనాలు



ధర్మవరంలో డ్రిప్ యూనిట్‌ను పరిశీలిస్తున్న పీడీ లక్ష్మీనారాయణ

శృంగవరపుకోట: బిందు, తుంపర సేద్యంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎన్.వి.లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో రైతు ఆర్.వి.సాయిరామ్‌కు రాయితీపై అందించిన తుంపర, బిందు సేద్యం యూనిట్‌లను గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు, తుంపర సేద్యం పరికరాలతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవచ్చని అన్నారు. ఈ పరికరాల ద్వారానే ఎరువులను పంటకు అందించ వచ్చని చెప్పారు. మండలంలో 24 మంది రైతులకు రూ.4,86,495 విలువైన పరికరాలను మంజూరు చేశామన్నారు. వీఏఏ భాస్కర్, డీసీఓ నారాయణ, ఎంఏఓ మూర్తి, ఎంఐఈ ఇంజనీర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

లక్కవరపుకోట: స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఆర్థికాభివృద్ధి సాధించాలని జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) సెంట్రల్ కమిటీ మెంబర్ నీలెందు ముఖర్జీ సూచించారు. మండలంలోని లచ్చింపేట గ్రామంలో డ్వాక్రా సంఘాల సభ్యులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. బ్యాంకుల ద్వారా అందించిన రుణాల వినియోగంపై మహిళలను ఆరా తీశారు. రుణాలతో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని, చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతూ, మరికొంత మందికి ఉపాధి కల్పించాలన్నారు. శతశాతం రుణాలు చెల్లించిన మహిళలను ఆయన అభినందిచారు. వెలుగు సిబ్బంది ఆర్.అనూరాధ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలే లక్ష్యం



దేవుపల్లి పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

బొండపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పీహెచ్‌సీ) అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు కృషి చేయాలని డీఎంహెచ్ఓ ఎస్.భాస్కరరావు సూచించారు. మండలంలోని దేవుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సంద ర్శించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పీహెచ్‌సీకి ఇద్దరు చొప్పున వైద్యులను, అవసరమైన వైద్య సిబ్బందిని ప్రభుత్వం నియమించిందన్నారు. మందులకు కొరత లేదని చెప్పారు. వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అంతకుముందు కనిమెరక గ్రామంలోని హెల్త్ వెల్‌నెస్ కేంద్రంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు చేశారు. దేవుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి జె.ఝాన్సీ,బి.సత్యవతి, హెల్త్ సూపర్ వైజర్ బి.నారాయణఅప్పలనాయుడు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే 'గడప గడపకు'

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



లక్కవరపుకోట: మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



గంట్యాడ: మహిళకు పథకాల బుక్ లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. మండలంలోని పెదమధుపాడ గ్రామంలో గురువారం 'గడపగడపకు మన ప్రభు త్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ కు టుంబానికి సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గతంలో ప్రభుత్వ సేవల కోసం, ఏదైనా సమస్య వచ్చినా మండల, జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. సీఎం జగన్ నెలకొల్పిన గ్రా మ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు, రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు గ్రామాల్లోనే అందుతున్నా యని చెప్పా రు. అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కు మార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, సర్పంచ్ కిలపర్తి శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ గొర్లె చిన్న మ్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణమూర్తిరాజు, కోడెల ముత్యాల నాయుడు, రంభ సత్యారావు, పి.నారాయణమూర్తి, పాటుపురెడ్డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జియ్యన్నవలసలో...

బొండపల్లి: గొట్లాం పంచాయతీ పరిధి జియ్యన్నవలస గ్రామంలో శుక్రవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్,ఎంపీపీ చల్లా చలంనాయుడు గురువారం తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యతో పాటు, ఎమ్మెల్సీ పి.సురేష్ బా బు పాల్గొంటారని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు,అధికారులు హాజరుకావాలని కోరారు.

చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు

లక్కవరపుకోట: ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బూటకపు హా మీలు ఇస్తున్నారని, ఆయన మాయమాటలు నమ్మ వద్దని ప్రజలకు ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. లింగంపేట గ్రామంలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప థకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామస్తులు తెలిపిన కొన్ని సమస్యలను కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటి ని సచివాలయ సిబ్బందితో నమోదు చేయించి, త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 14ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి ఏనాడూ పేద ప్రజలకు మేలు చేయలేదని అన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఏదో చేసేస్తామని మినీ మేనిఫెస్టో పేరుతో హడా వుడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, మండల జేసీఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్, నాయకులు పైడిరాజు, ఎన్.శ్రీరామ్మూర్తి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి



కొత్తవలస: పెంపుడు కుక్కకు రేబిస్ టీకా వేస్తున్న ఏడీ గంగాధర్



చీపురుపల్లి: టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గరివిడి వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ మక్కేన శ్రీను



లక్కవరపుకోట: కుక్కకు టీకా వేస్తున్న వైద్యురాలు గాయత్రి



గంట్యాడ: గంట్యాడ పశువైద్యశాలలో పెంపుడు కుక్కకు టీకాలు వేస్తున్న ఏడీ కృష్ణ



జామి: కుక్కకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి అప్పలనాయుడు

పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించి, టీకాలు వేయించడం వల్ల జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను నివారించవచ్చని పశువైద్యాధికారులు అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కొత్తవలస ప్రాంతీయ పశువైద్యశాల ఎల్.కోట మండలంలోని మల్లివీడు,ఎల్.కోట, గంట్యాడ, జామి, చీపురుపల్లి పశువైద్యశాలల్లో, గరివిడి వెటర్నరీ కళాశాలలో పెంపుడు కుక్కలకు గురువారం రేబీస్ టీకాలు వేశారు. జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందే వ్యాధులపై పెంపుడు జంతువుల యజమానులకు అవగాహన కల్పించారు. పెంపుడు జంతువులు కరిచినప్పుడు అలసత్వం వహించకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.అంటు వ్యాధులు అరికట్టడానికి వ్యాధి నిరోధక టీకాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు.

– కొత్తవలస, చీపురుపల్లి, గంట్యాడ, జామి, లక్కవరపుకోట, జామి

బస్సుయాత్ర కాదు... సెల్ఫీల యాత్ర

- బస్సు యాత్రకు దూరంగా అశోక్, బేబినాయన, బంగార్రాజు
- ప్రారంభంలోనే ఆగిపోయిన కోండ్రుమురళి



గరివిడిలో వెటర్నరీ కళాశాల వద్ద లోపలకు తోసుకుంటూ వెళ్తున్న టీడీపీ శ్రేణులు

చీపురుపల్లి/గుర్ల/మెరకముడిదాం: టీడీపీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో నిర్వహించిన బస్సుయాత్ర సెల్ఫీల యాత్రగా మారింది. చీపురుపల్లి నియోజకవర్గంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బస్సుయాత్రకు కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, బొబ్బిలి, నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జిలు బేబినాయన, బంగార్రాజు హాజరుకాలేదు. అచ్యుతాపురం వద్ద కార్యక్రమం ప్రారంభోత్సవం వరకుఉన్న రాజాం ఇన్‌చార్జి కోండ్రు మురళి అటునుంచి అటే వెళ్లిపోయారు. గుర్ల మండలం గడిగెడ్డ రిజర్వాయర్ వద్ద, గరివిడిలో వెటర్నరీ కళాశాల వద్ద ఎందుకు సెల్ఫీలు తీసుకుంటున్నారో తెలియక ఆ పార్టీ శ్రేణులు గుసగుసలాడారు.

గేట్లు తోసుకుంటూ...కేకలు వేస్తూ..

గరివిడిలో వెటర్నరీ కళాశాలలోపలకు ప్రవేశించేందుకు అనుమతి లేదని వాచ్‌మన్ టీడీపీ శ్రేణుకు విజ్ఞప్తిచేశాడు. కళాశాలలో ఆడపిల్లలు ఉన్నారని, లోపలకు అనుమతి లేదని వారించారు. అయినప్పటికీ టీడీపీ శ్రేణులు గేటు తోసుకుంటూ పెద్ద అరుపులు, కేకలు వేస్తూ లోపలికి వెళ్లడంతో విద్యార్థులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిమిడి నాగార్జున, గుమ్మడి సంధ్యారాణి, కె.ఎ.నాయుడు, తెంటు లక్ష్మునాయుడు, కంది చంద్రశేఖర్, కిమిడి రామమల్లిక్‌నాయుడు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



జగ్జీవన్‌రామ్‌కు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

కొత్తవలస: అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ పరిషత్ సభ్యుడు, సంఘసంస్కర్త జగ్జీవన్‌రామ్ వర్ధంతిని మండలంలోని సంతపాలెం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీతో పాటు సర్పంచ్ బి.సాముండేశ్వరి,ఎంపీటీసీ వెలగల రమణ, దెందేరు,గులివిందాడ సర్పంచ్‌లు రమణ, ఈశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

విద్యార్థులకు వరం.. అమ్మ ఒడి

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



గుర్ల: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: పేద పిల్లల చదువులకు 'జగనన్న అమ్మ ఒడి' పథకం ఓ వరమని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో ని పాలవలస ఉన్నత పాఠశాలలో ఎంఈఓ భానుప్రకాష్ ఆధ్వర్యంలో మండలస్థాయి అమ్మఒడి సంబరాలను గురువారం నిర్వహించారు. అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో పేదపిల్లల చదువుల కోసం అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలను సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నాడు–నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, జగనన్న విద్యాకానుక పేరిట విద్యార్థులకు బ్యాగులు, యూనిఫాం,నోట్, పాఠ్య పుస్తకాలు, బూట్లు, బెల్టులు అందజేస్తున్నామని, గోరుముద్ద పథకంలో భాగంగా నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థుల తల్లులకు అమ్మ ఒడి నమూనా చెక్ అందజేశారు. ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, సుంకరి రమణమూర్తి, తోట తిరుపతిరావు, అంబల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

జామి: పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యపై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంఈఓ జె.జయశ్రీ, ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చిన మండలస్థాయి అమ్మఒడి సంబరాల్లో మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గత నాలుగేళ్లలో విద్యరంగంపై ప్రభుత్వం రూ.66, 722 కోట్లు ఖర్చు చేసిందన్నారు. విద్యార్థుల నృత్యాలు, పిరమిడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, వైస్ ఎంపీపీలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచారక్ గుడివాడ రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఎంపీటీసీ సూరిదేముడు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ జె.ముత్యాలమ్మ, ఎంపీడీఓ ఎం.సతీష్, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, హెచ్ఎం అబ్దుల్ రెహమాన్,పాల్గొన్నారు.



బొండపల్లి: అమ్మ ఒడి నమూనా చెక్కు అందజేస్తున్న ఎంపీపీ చలం నాయుడు



జామి: విద్యార్థుల తల్లులకు అమ్మఒడి నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

విద్యకు పెద్దపీట

బొండపల్లి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నారని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కె.శోభారాణి, ఎంఈఓ–2 అల్లు వెంకటరమణ ఆధ్వర్యంలో మండల స్థాయి అమ్మ ఒడి సంబరాలు గురువారం నిర్వహించారు. విద్యార్థుల తల్లులకు అమ్మ ఒడి నమూనా చెక్‌ను ఎంపీపీ అందజేశారు. వైస్ ఎంపీపీ జి.ఈశ్వరరావు, వైస్ సర్పంచ్ కె.వెంకటరమణ, ఎంపీటీసీ బి.శ్రీనివాసరా వు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ జి.సత్యనారాయణ, హెచ్ఎంలు ఉమామహేశ్వరరావు,టి.సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి, ప్రజాప్రతినిధులు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు
- గనిశెట్టిపాలెంలో సచివాలయం, ఆర్బీకే, బల్క్‌మిల్క్ సెంటర్ భవనాల ప్రారంభం

కొత్తవలస: గ్రామాల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాకారమవుతుందని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారమైయిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గనిశెట్టిపాలెం గ్రా మంలో రూ.77.54 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం,బల్క్‌మిల్క్ సెంటర్ భవనాలను రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబుతో కలిసి ఎమ్మెల్యే కడుబండి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గాంధీ చెప్పిన మాటలను సీఎం జగన్ నిజం చేశారన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను నెలకొల్పి ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటిముంగిటకు చేర్చారన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అన్నారు. నాయుడుబాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం అనే ప్రక్రియతోనే పాలన సాగిందని, సీ ఎం జగన్ పాలనలో గ్రామాలు అభివృద్ధి ప దంలో దూసుకుపోతున్నాయని చెప్పారు. గతంలో పంచాయతీ భవనం కావాలి అంటే జిల్లా పరిషత్ చుట్టూ ప్రదక్షిణలు చేసినా ప్రయోజనం ఉండేది కాదని, ప్రస్తుతం గ్రామాల్లో లక్షల రూపాయలు వెచ్చించి సచివాలయ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తోందని అన్నారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బొడ్డు చాముండేశ్వరి, సర్పంచ్ జామి ఈశ్వరరావు, ఎంపీటీసీ వెలగల రమణ, నాయకులు మేలాస్త్రి అప్పారావు, పంచాయతీరాజ్ డీఈ సీహెచ్.నాయుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకు ప్రభుత్వ యంత్రాంగం

ప్రజల ముంగిటకు ప్రభుత్వ యంత్రాంగాన్ని తీసుకొచ్చి వారికి అవసరమైన సేవలు ఉచితంగా అందించేందుకు 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఇతర ప్రజాప్రతినిధులు అన్నారు. చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో 'జగనన్న సురక్ష' క్యాంపులు గురువారం నిర్వహించారు. ప్రజలకు కుల, ఆదాయ, జనన, మరణ, ధ్రువపత్రాలు ఫ్యామిలీ మెంబర్, మ్యారేజ్ సర్టిఫికెట్లు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. రేషన్ కార్డుల్లో చేర్పులు చేశారు.చీపురుపల్లి మండలం కరకాం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గంట్యాడ మండల కేంద్రంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, కొత్తవలస మండలం సంతపాలెంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు, లక్కవరపుకోట మండలం గొల్జాంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. గజపతినగరం మండలం కొణిశ, సీతారామపురం గ్రామాల్లో క్యాంపులను సీసీఎల్ఏ జాయింట్ కార్యదర్శి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పర్యవేక్షించారు. – సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లిరూరల్: కరకాంలో ప్రజలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



గంట్యాడ: గంట్యాడ మండల కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



కొత్తవలస: సంతపాలెంలో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



లక్కవరపుకోట: గొల్జాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు



గజపతినగరం రూరల్: కొణిశలో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న సీసీఎల్ఏ జాయింట్ కార్యదర్శి ప్రభాకరరెడ్డి, ప్రజాప్రతినిధులు



లక్కవరపుకోట: సీతారామపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు



వేపాడ: దబ్బిరాజుపేటలో సర్టిఫికెట్లు అందచేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



గుర్ల: చింతపల్లిపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు



గుర్ల: చింతపల్లిపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

సమస్యల పరిష్కారంపై దృష్టి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సరయు

జామి: గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలని అధికారులకు ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు సూచించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు.ఎంపీపీ,జెడ్పీటీసీ మాట్లాడుతూ ఖరీఫ్‌కి సంబంధించి విత్తనాలు,ఎరువులకు కొరత లేకుండా వ్యవసాయశాఖ సిబ్బంది చూసుకోవాలన్నారు. ఎంఈఓలుఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శించాలని సూచించారు. ఇటీవల చాలామందికి హార్ట్‌స్ట్రోక్‌లు వస్తున్నాయని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని కోరారు. పలువురు సర్పంచ్‌లు పంచాయతీల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీఓ సతీష్, తహసీల్దార్ హేమంత్‌కుమార్, ఏఓ కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూసీ ఏఈ ఝాన్సీ,జామి,అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారులు సామ్రాజ్యలక్ష్మి, పద్మావతి, ఉపాధి హామీ ఏపీఓ శేఖర్, వైస్ ఎంపీపీలు గేదెల వెంకటరావు,ఎన్నింటి విజయలక్ష్మి పాల్గొన్నారు.